

నేడు బాలికల గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 27: మండలంలోని బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం గ్రూపులో ఎస్సీ 6, ఎస్సీ సీ క్రిస్టియన్ 1, మైనారిటీ 1 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ప్రవేశం పొందాలనుకునేవారు తమ ఒర్జినల్ ధ్రువ పత్రాలతో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.



లెక్క పక్కా!

- తుది దశకు పంటల నమోదు
- నెలాఖరులోగా పూర్తికి చర్యలు
- క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల వివరాల సేకరణ
- ఇప్పటి వరకు 92 శాతంకు పైగా నమోదు
- జిల్లాలో ఇప్పటి వరకు 3.80లక్షల ఎకరాలకు పైగా పంటల సాగు

కామారెడ్డి, ఆగస్టు 27(ఆంధ్రజ్యోతి): పంటల సాగు లెక్క పక్కాగా ఉండేందుకు ప్రస్తుత వానాకాల సీజన్‌లో జిల్లాలో సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయశాఖ సేకరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెలాఖరు లోగా పంటల వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తోంది. దీంట్లో భాగంగా ఏఈవోలు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా రైతు పేరు, సర్వే నెంబర్, బ్యాంక్ ఖాతా నెంబర్, పట్టాదారు పాస్‌పుస్తకం, ఫోన్ నెంబర్‌తో పాటు ఏఏ పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో తెలుసుకుని ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు కోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా పక్కాగా నమోదు చేస్తున్నారు. దీంతో జిల్లాలో రైతులు ఏఏ పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తారనే సమాచారం తేలనుంది.

93 శాతం వివరాలు సేకరణ

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో వ్యవసాయశాఖ పంటల నమోదు ప్రక్రియను నెలరోజులుగా చేపడుతోంది. ఈ నెలాఖరు వరకు పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పూర్తి చేయాలనే ఆదేశాలతో వ్యవసాయశాఖ 93 శాతం పూర్తి చేసింది. మండలాల వారీగా పంటల నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 3.87 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు అయినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. బాన్సువాడలో 18,309 ఎకరాలలో, బీర్కూర్‌లో 13,857, నస్రూల్లాబాద్‌లో 11,043, బిచ్కుందలో 28,550, జుక్కల్‌లో 38,229, మద్నూర్‌లో 38,878, నిజాంసాగర్‌లో 13,960, పెద్దకొడప్‌గల్‌లో 8,165, పిట్లంలో 17,202, భిక్కనూర్‌లో 12,247, బీబీపేటలో 7,809, దోమకొండలో 8,925, కామారెడ్డిలో 11,309, మాచారెడ్డిలో 18,107, రాజంపేటలో 10,410, గాంధారిలో 31,488, లింగంపేటలో 18,177, నాగిరెడ్డిపేటలో 9,629, రామారెడ్డిలో 12,120, సదాశివనగర్‌లో 25,225, తాడ్వాయిలో 21,031, ఎల్లారెడ్డిలో 12,925 ఎకరాలలో పంటలు సాగైనట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

జిల్లాలో పంటల సాగు ఇలా..

జిల్లాలో వానాకాలం సీజన్‌లో ఇప్పటి వరకు రైతులు సుమారు 3.80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా సాధారణ సాగు 5.14 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు సుమారు 80 శాతం మేర పంటలు సాగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా వరి, మొక్కజొన్న, పత్తి, సోయా, పప్పు దినుసు పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ వానా కాలంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 3.13లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ నెల చివరికల్లా మరిన్ని వరి నాట్లు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న 29,927, సోయాబిన్ 79,424, పత్తి 24,311, కందులు 16,425, మినుములు 4,920, పెసర్లు 4,596, జొన్న 30 ఎకరాలలో పంటలు సాగయ్యాయి.

పంటల బీమాపై అన్నదాతల్లో ఆశలు

వ్యవసాయశాఖ పంటల సాగు వివరాలను నమోదు చేస్తున్నందున బీమా అమలు కోసం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పంటల బీమాపై అన్నదాతల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. అయితే ఫసల్ బీమా యోజన అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఇందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటికీ విడుదల కాలేదు. అయితే వానాకాలం సాగు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు రాకపోవడం అన్నదాతలను నిరుత్సాహానికి గురి చేస్తోంది. రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఫసల్ బీమా పథకం అమలుకు నోచుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ పథకానికి గత ప్రభుత్వం వివిధ కారణాలతో దూరమవడమే ఇందుకు కారణంగా నిలిచిందని పలువురు రైతులు భావిస్తున్నారు. వర్షకాలం మరో రెండు నెలలే ఉన్నందున ఈ లోపు భారీ వర్షాలు పడితే పంటలు చేతికందే సమయంలో నష్టపోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి మార్గదర్శకాలు విడుదలచేయాలని రైతులు కోరుతున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో..
నాణ్యత కరువు!






ఎల్లారెడ్డిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



ఊడిపోతున్న కిటికీలు

- గృహ ప్రవేశానికి ముందే పగుళ్లు
- నాణ్యత లోపంతో ఫ్లోరింగ్, గోడలు, మెట్లు, కిటికీలకు పగుళ్లు
- నాణ్యతపై పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డి, ఆగస్టు 27: నాణ్యత లోపంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మిస్తున్నా అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు అందించకుండానే శిథిలావస్థకు చేరుతున్నాయి. ఏళ్ల తరబడి నిర్మాణ పనులు కొనసాగినా ఇంకా కొన్ని అసంపూర్తి దశలోనే ఉన్నాయి. ఈ గృహాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సోమార్‌పేట్ బెస్ సర్వే నెం. 1406లో 300 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించారు. ఒక్కో గృహానికి 5.4 లక్షలతో నిర్మించడానికి ప్రభుత్వం పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. అందులో గృహాలు నిర్మించారు. కానీ మౌలిక సదుపాయాలు మురికి కాలువలు విద్యుత్ రోడ్ల సౌకర్యాలు వంటి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని గృహాలకు సంబంధించిన నాణ్యత లోపంతో కింద ఫ్లోరింగ్ పగుళ్ల గోడలకు నెర్రెలు వారాయి. కిటికీలు ఊడిపోతున్నాయి. మెట్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లోకి సంబంధించిన పట్టణ కేంద్రానికి చెందిన ప్రజలు సుమారు రెండు వేల మంది దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారి వివరాలను సేకరించి అధికారులు రెండేళ్ల క్రితం నిర్మించిన గృహాల కంటే అర్హులైన వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. కేటాయించిన గృహాల పనులు పూర్తి కాకపోవడంతో ఎవరికి స్వాధీనం చేయలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు గృహాలను కేటాయిస్తారా? మళ్లీ ఎంపిక ప్రక్రియ చేపడతారా? అని లబ్ధిదారులు సంశయం వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ అంశంపై పంచాయతీరాజ్ డీఈ గిరిధర్ వివరణ కోరగా మిగిలి ఉన్న పనులు మురికి కాలువలు, విద్యుత్ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఉన్నతాధికారులు నిర్ణయిస్తారని తెలిపారు.



బెడ్డు పగులుతున్న దృశ్యం

అసంపూర్తిగా ఉన్న పనులకు నిధుల మంజూరు

ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో అసంపూర్తిగా ఉన్న పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. ఇటీవల సంబంధింత అధికారుతో సమావేశం నిర్వహించి నిలిచిన పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే పర్యటించి 15 రోజుల్లోగా నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: డెంగి, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుంచి సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డెంగీ, మలేరియా కేసులు నమోదవుతున్నందున మరింత వ్యాపించకుండా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలు, ఫాగింగ్, ప్రతిరోజూ డ్రైడే, యాంటి లార్వా, వాటర్ క్లోరినేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలను వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని, ఆర్‌ఎంపీ వైద్యులు ప్రాథమిక వైద్యసేవలు మాత్రమే అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. తప్పులకు అవకాశం లేకుండా గ్రామ పంచాయతీ ఓటరు జాబితా నమోదును వేగవంతం చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ కార్యక్రమం అనేది ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాన్ని జిల్లాలోని పట్టణ, గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ కార్యక్రమంను వేగంగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా నమోదు 2025పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటింటి సర్వే చేసి ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే వారందరిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి. రిటర్న్ వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్డీవోలు మీ పరిధిలో వేగం పెంచి రేపటిలోగా పరిష్కరించాలని, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్ పెండింగ్ పూర్తి చేయడంపై దృష్టిపెట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ఎంపీవోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

సదాశివనగర్: వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. సదాశివనగర్ ఆదర్శ పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఆంగ్లం, గణితంలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఆదర్శ పాఠశాలల్లో ఉన్న వసతులను ప్రిన్సిపాల్ రాజేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సదాశివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యూసెఫ్, ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమృత మహోత్సవంలో రూ.90లక్షల పనులు ప్రారంభించాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: అమృత మహోత్సవంలో భాగంగా రూ.90లక్షల పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్, ప్రజా ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ, జాతీయ రహదారి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత మహోత్సవంలో భాగంగా రూ.90లక్షల పనులు ప్రారంభించాలని అవసరమైతే ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తానని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నీటిని అందించే లక్ష్యంగా రెండు కోట్ల 50లక్షల వ్యయంతో కొనసాగుతున్న పనులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. శానిటరీ అధికారులు శుభ్రత విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని తెలిపారు. ముఖ్యంగా డెంగీ లాంటి విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



పోచంపాడ్‌లో జల విద్యుత్ ఉద్యోగుల నిరసన



విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మెండోర, ఆగస్టు27: రాష్ట్ర జెన్‌కోలో ట్రాన్స్‌కో తక్షణమే ప్రమోషన్‌ల ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర పీఈఏ నాయకుడు సతీష్, రాష్ట్ర ఈఏఈఏ నాయకుడు భరత్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ప్రమోషన్‌ల ప్రక్రియ చేపట్టాలని విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపి జెన్‌కో ఎస్‌ఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగుండంలో జెన్‌కో ఆధ్వర్యంలోనే నూతన పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు శ్రీనివాస్, నితిన్, శ్రీకాంత్, బాలేష్, శృతిమ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలని ధర్నా

మాచారెడ్డి, ఆగస్టు 27: మాచారెడ్డి మండలం నడిమితండా గ్రామానికి సంబంధించిన పోడు రైతులతో కలిసి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ అక్రమ కేసులు ఎత్తివేయాలని పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని రైతుల పంటలను నష్టం చేసిన ఫారెస్ట్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని అన్నారు. ఒకపక్క తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి పట్టాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికి ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు బనాయించి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. నడిమి తండాకు సంబంధించి భూక్య నసహరి,భూక్యమాన్సింగ్, భూక్యరవిలపై అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీల నాయకులు గిరిజనుల ఓట్ల కోసం హామీ లిచ్చి గద్దలెక్కిన తర్వాత వారి సమస్యలను గాలికొదిలేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకులు లిమ్యానాయక్, నరహరి,మాన్సింగ్,మాలోత్ రాజు, భూక్య,బంగ్యా, భూక్యదరి, భూక్యరవి,భూక్యవసరం, భూక్య చందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న రైతులు, కార్మికసంఘం ప్రతినిధులు

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం ఆందోళన




లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

భిక్కనూరు, ఆగస్టు 27: తమ పేర్లు వచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లకుండా ఇంకెన్ని రోజులు అడ్డుకుంటారని లబ్ధిదారులు భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్, ఎస్సై సాయికుమార్‌ను ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ శివారు హనుమాన్ ఆలయ సమీపంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి గత సోమవారం సాయంత్రం తాళాలను పగులగొట్టి మండలంలోని బస్వాపూర్, సిద్ధరామేశ్వరనగర్ గ్రామాలకు చెందిన గతంలో గుర్తించిన లబ్ధిదారులులోనికి ప్రవేశించారు. మంగళ వారం ఉదయం వీటిలో వారు పాలు పొంగించుకుని కార్యక్రమాలు చేస్తుండగా సమాచారం అందుకున్న భిక్కనూరు తహసీల్దార్, ఎస్సై అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. దీంతో తహసీల్దార్, ఎస్సైతో వాగ్వివాదానికి దిగారు. తమకు నిలువ నీడ లేదని, తమ పేరపై డబుల్ బెడ్‌రూం ఇళ్లు వచ్చినా ఎందుకు లోనికి వెళ్లనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తాము ఇక్కడి నుంచి వెళ్లమని భీష్మించుకు కూర్చున్నారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేంత వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం డబుల్‌బెడ్ రూం ఇళ్లకు తాళాలు వేశారు. కాగా గతంలో సైతం ఇదేవిధంగా తాళాలు పగులగొట్టిలోనికి ప్రవేశించగా రెవెన్యూ అధికారులు వారిని బయటకు పంపి డబుల్ బెడ్ రూం ఇళ్లకు తాళాలు వేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల భూములను కాపాడాలి

గాంధారి, ఆగస్టు 27: పేదల దళితుల భూములను ప్రభుత్వమే కాపాడి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి మోతిరాంనాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములు స్వాహా చేసుకుంటుంటే రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, రాములు, సంఘవ, స్వప్న, సాయవ్వ పాల్గొన్నారు.



















గుంతలమయంగా జాతీయ రహదారి

● అగుగడుగున్న గుంతలు ● అసౌకర్యంగా ప్రయాణం ● భయాందోళనలో వాహనదారులు


మామిడిపల్లి శివారులో రహదారిపై ఏర్పడ్డ గుంత


అంకాపూర్ వద్ద రహదారి ఏర్పడ్డ గుంతలు

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు27: నిజామాబాద్, ఆర్మూర్ పట్టణాల మధ్య 63వ జాతీయరహదారి గుంతల మయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయరహదారిపై పలు చోట్ల తారు లేచి పోయి గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండి భారీ వాహనాలు వెళ్తుండడంతో రోడ్డు తరచు ధ్వంసమవుతుంది. చిన్నాపూర్ శివారులో రోడ్డు గుంతలు పడి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అంతేగాక మునిపల్లి శివారులో సైతం రోడ్డు చెడిపోయి కంకర తేలడంతో వాహనదారులకు అసౌకర్యంగా మారింది. గుంతలు పడ్డ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో అదమరిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంకాపూర్, ఆర్మూర్, గ్రామాల మధ్య జాతీయ రహదారి ధ్వంసమై గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ఇబ్బందవులు తప్పడంలేదు. పలు కారణాల వల్ల జాతీయ రహదారి పూర్తి స్థాయిలో నిర్మాణం జరగకపోవడంతో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

● అసంపూర్తిగా రోడ్డు విస్తరణ పనులు

63వ జాతీయరహదారి విస్తరణ పనులు ఇంక అసంపూర్తిగానే ఉండడంతో పూర్తిస్థాయిలో డివైడర్‌ను నిర్మించలేదు. దీంతో కొన్ని చోట్ల వాహనాలు ఎదురెదురుగా వస్తుండడంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. సుమారు పదేళ్ళ క్రితం రూ.108కోట్లతో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పలు చోట్ల అడ్డంకులు ఏర్పడడంతో నిలిచిపోయాయి. అంకాపూర్, ఆర్మూర్ గ్రామాల మధ్య రోడ్డు విస్తరణ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులు తమకు నష్టపరిహారం తక్కువ వచ్చిందని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాలేదు. చిన్నాపూర్ శివారులో అటవీ శాఖ వారి క్లీయరెన్స్ రాకపోవడంతో పనులు అగిపోయాయి. ఈ మార్గంలో నాలుగు చోట్ల డివైడర్‌లు నిర్మించాల్సి ఉంది.

● వాహనదారులకు ఇబ్బందిగా మారిన మామిడిపల్లి గుంతల రోడ్డు

మామిడిపల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో ఈ ప్రాంతంలో వాహనాలు వెళ్లడానికి సర్వీస్ రోడ్డు ఒక్కటే ఉండడం, అదికూడా ఇరుకుగా ఉండడం వల్ల వాహనదారులకు అవస్థలు తప్పడంలేదు. రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు గత నాలుగేళ్లుగా సాగుతునే ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై అనేక గుంతలు ఏర్పడి బస్సు ప్రయాణం ఊయ్యాలను మరిపిస్తోంది. దీంతో ఈ రోడ్డు వల్ల వాహనదారులకు ప్రయాణం మరింత ఆలస్యమవుతుంది. రైలు వచ్చే సమయంలో గేటు మూసి వేయడంతో వాహనాలు నిలిచిపోయి తిరిగి వెళ్ళడానికి మరింత సమయం పడుతుంది. దీంతో నిజామాబాద్, ఆర్మూర్ మధ్య ప్రయాణ సమయం రెట్టింపు అవుతోందని వాహనదారులు వాపోతున్నారు. రైల్వేబ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.. అదే విధంగా జాతీయరహదారికి ఏర్పడిన గుంతలను పూడ్చి వాహనదారులు, ప్రజల ఇబ్బందులు దూరం చేయాలని పలువురు కోరుతున్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలి



నిజామాబాద్- ఆర్మూర్ రోడ్డుపై ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. దీని వల్ల వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మామిడిపల్లి రైల్వే బ్రిడ్జివద్ద రోడ్డుపై గుంతలు ఎక్కువగా ఏర్పడి వాహనాలు నడపడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రోడ్లకు మర మ్మతులు నిర్వహించి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలి.

- విజయ్, ఆలూర్,గ్రామస్థుడు

ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలి

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు27: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైనా వైద్యం అందించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై భరోసా కల్పించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అన్ని వార్డులు తిరుగుతూ ల్యాబ్, కిచెన్, బెడ్స్, ఇతర వసతులను ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, గర్భిణులకు ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేయాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం సరఫరా చేసే మందులతో పాటు అవి లేని పక్షంలో జనరిక్ మందులు రాయాలని సూచించారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని చిన్నారులకు సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్యులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే మిషన్ లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి సూచించగా ఆసుపత్రిలో అవసరమైన వాటి వివరాలు తమకు అందజేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రమేష్, వైద్యులు ఉన్నారు.

● సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మండలంలోని గోవింద్‌పేట్,చేపూర్, సుర్బిర్యాల్, మగ్గిడి గ్రా మాల్లో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా గోవింద్ పేట్‌ను ఉత్తమ గ్రామపంచాయతీగా పురస్కారం పొందడానికి కృషి చేసిన పంచాయతీకార్య దర్శిని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి, మాజీఎంపీటీసీ రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ మహిపాల్, నవీన్ పాల్గొన్నారు.

ఎండు గంజాయి స్వాధీనం


నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

నవీపేట,ఆగస్టు27: నిజామాబాద్, నవీపేట రైల్వే స్టేషన్‌ల సమీపంలో ఎండు గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేష్ తెలిపారు. నాందేడ్ నుంచి నిజామాబాద్, నవీపేటకు ఎండు గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నందున రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఇద్దరు నిందితులను పట్టుకోగా ఒకరు పరారీ అయ్యారని అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుంచి 450గ్రాముల ఎండు గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోగా నవీపేటలో ఎండు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి మరో 250గ్రాముల ఎండు గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరసింహచారి, సిబ్బంది నారాయణ రెడ్డి, విష్ణు, అవినాష్, భోజన్న, మంజుల తదితరులున్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

బోధన్‌రూరల్,ఆగస్టు27: బోధన్ పట్టణంలోని గోశాల ప్రాంతానికి చెందిన అబ్రర్(16)అనే యువకుడు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. అందరితో కలిసి మెలిసి ఉల్లాసంగా ఉండే యువకుడు తెల్లవారు ప్రాంతంలో గుండెనొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారని కాలనీవాసులు తెలిపారు. అందరితో కలిసిమెలిసి ఉండే అబ్రర్ గుండెపోటుతో మృతి చెందడంతో కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి.

కాంగ్రెస్ పార్టీలోకి గంగాధర్ గౌడ్

బోధన్‌రూరల్,ఆగస్టు27: బోధన్ పట్టణానికి చెందిన అబ్బగోని గంగాధర్‌గౌడ్ మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీయూ పీజీ రెగ్యులర్,బ్యాక్‌లాగ్ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి,ఆగస్టు 27:తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎమ్మెస్ డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ, 2వ సెమిస్టర్ మరియు, 5ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ఏపీఈ, ఐపీసీహెచ్, ఐఎంబీఏ, 8వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, పరీక్షలు మెయిన్ క్యాంపస్‌తో పాటు సౌత్ క్యాంపస్,గిరిరాజ్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, బాన్సువాడ గవర్నమెంట్ కళాశాల, ఆర్మూర్ గవర్నమెంట్ కళాశాలలో మంగళవారం ప్రారంభమయ్యాయి.ఉదయం జరిగిన పరీక్షలకు మొత్తం 1808 విద్యార్థులకు గాను 1687 మంది హాజరయ్యారని, 121 విద్యా ర్థులు గైర్హాజరయ్యారని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ తెలిపారు. మెయిన్ క్యాంపస్ పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ యాదగిరి తని ఖీ చేశారని పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలి:ఎస్సై


సమావేశానికి హాజరైన గణేష్ మండళ్ల నిర్వాహకులు

మోర్తాడ్, ఆగస్టు27: మోర్తాడ్ మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై విక్రం అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గణేష్‌మండళ్ల నిర్వాహకులతో గ్రామస్థులతో మాట్లాడారు. గణేష్ మండళ్లను రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేయవద్దని, ప్రజలకు అటంకం కలిగించవద్దని కోరారు.ఈసమావేశంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గణేష్ మండళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏర్గట్ల ఎస్సై రాము తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్గట్ల పోలీస్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి రాత్రి వరకు మైక్ సిస్టం, శబ్ద కాలుష్యం లేకుండా జాగ్రత్తలు పాటించాలని, విగ్రహాలను ప్రతిష్టించే నిర్వహకులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని, దాని కోసం పోలీస్ శాఖ వెబ్ సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విడీసీ సభ్యులు, పలు యూత్‌ల సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:త్వరలో జరుగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమ్మర్‌పల్లి ఇన్‌చార్జ్ ఎస్సై విక్రం సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవా కమిటి సభ్యులు తప్పనిసరిగా తగు అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్సై ఇస్మాయాల్, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది. అయా గ్రామాల గ్రామకమిటీల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బోధన్‌టౌన్,ఆగస్టు27: బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో గల ఇందూర్ ప్రైమరీ స్కూల్‌లో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక వేషధారణ కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కొడాలి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ కృష్ణాష్టమి ప్రత్యేకతను వివరించారు. ప్రతీ ఒక్కరు కష్టపడే తత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, మంచి ఆలోచనలను అలవర్చుకోవాలని సూచించారు. చిన్నారులచే ఉట్టి కొట్టించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బసవేశ్వర్ రావు, న్యాయవాది నరసింహ రెడ్డి, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్‌రావు, శ్యామల, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని దూపల్లి గ్రామంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో యువకులు పాల్గొని ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు లింగన్న యాదవ్, సతీష్, నర్సయ్య, అశోక్, గంగాధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయం ప్రకారం మంగళవారం శ్రీకృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ యొక్క వైభవాన్ని గొప్ప తనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ పంతులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: కృష్ణాష్టమి సందర్భంగా మండల కేంద్రంలోని విడీసి ఆధ్వర్యంలో మంగళవారం ఉట్టి కొట్టే కార్యాక్రమం నిర్వహించారు. ఇందులో పలు యువజన సంఘాల సభ్యులు పాల్గొనగా గ్రామానికి చెందిన శక్తిసేన యూత్ సభ్యులు ఉట్టి కొట్టి నగదు బహుమతిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో విడీసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోటగిరి: ఉమ్మడి కోటగిరి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోతంగల్ మండలంలోని హంగర్గ ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులు కృష్ణుడి వేషధారణతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లభాపూర్‌లో ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విజయ్ భాస్కర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: సిరికొండ, కొండూర్, మైలారం గ్రామలాల్లో కృష్ణాష్టమీ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. సిరికొండ లో శ్రీలొంకరామలింగేశ్వర ఆలాయంలో ఏడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో భజనలు చేసి మంగళవారం నాడు గ్రామంలో గోపాల కల్వలు నిర్వహించారు.మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉట్లను కొట్టి కృష్ణాష్టమీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

మోపాల్: మండలం నర్సింగ్‌పల్లిలో ఇందూర్ తిరుమలలో చిన్నారులు రాధకృష్ణుడి వేషధారణతో ఆకట్టుకున్నారు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామస్థులుపాల్గొని గోకులాష్టమివేడుకలు ఘనంగా నిర్వహించారు.

మెండోర: మండల కేంద్రంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, పాల్గొన్నారు.


రాకాసిపేటలో చిన్ని కృష్ణుడి వేషధారణలో చిన్నారులు


రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


నర్సింగ్‌పల్లి, దూపల్లిలో ఉట్టి కొడుతున్న యువకులు


హంగర్గ పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

బేసిక్ పేను అమలు చేయాలి


సిరికొండలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్లు

సిరికొండ ఆగస్టు 27: మోడల్‌స్కూల్, కేజీబీవీ,ఏఆర్ఎస్ హాస్టల్స్‌లో పనిచేసే నాన్‌టీచింగ్ సిబ్బందికి బేసిక్ పేను అమలు చేయాలని కోరుతూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు సిబ్బందిని కోరారు.మంగళవారం సిరికొండలో చలో హైదరాబాద్ ప్రోగ్రాం పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రగతి శీల నాన్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఎస్‌పీడీ కార్యాలయాన్ని ముట్టడికి తరలిరావాలని వారు కోరారు.పదవీ విరమణ బెన్‌ఫిట్‌ను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను కల్పించాలని సంఘం నాయకులు ప్రశాంతి కోరారు.కార్యక్రమంలో స్వర్ణలత,పద్మా తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కేజీబీవీ, యూఆర్ఎస్, మోడల్ స్కూల్, హాస్టల్ నాన్ టీచింగ్,వర్కర్లకు బేసికోపే అమలు కోసం ఐఎఫ్‌టీయూ, ప్రగతిశీల నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 30న చలో ఎస్‌పీడీ ఆఫీస్ పోస్టర్‌లను డిచ్‌పల్లిలో ఆవిష్క రించారు.

బీజేపీ సభ్యత్వ నమోదుపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు27: మండలంలోని అంకాపూర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై బూత్ ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సైనికులుగా పని చేసి విజయం సాధించడం గర్వంగా ఉందని, అందరు ఏకమై సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని, ప్రతీ బూత్‌లో 200మెంబర్ షిప్‌లకు తగ్గకుండా చూడాలని సూచించారు. సెప్టెంబర్ 4నుంచి సభ్యత్వాలు ప్రారంభించాలని, ఆన్‌లైన్, క్యూఆర్ కోడ్ ద్వారా 8800002024నెంబర్‌కు మిస్‌కాల్ ద్వారా సభ్యత్వం చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాదర్, సభ్యత్వ నమోదు కన్వీనర్ గంగోని సంతోష్, కోకన్వీనర్ జెస్సు అనిల్, జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, ద్యాగ ఉదయ్, రోహిత్‌రెడ్డి, రాజు, పొల్కం వేణు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని హనుమాన్ ఫారంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సరిన్, సంతోష్, వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, కోరే గంగాధర్, ఆనంద్, గణేష్, రాము, ప్రవీణ్, రాధ, తదితరులున్నారు.

కమ్మర్‌పల్లి:పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయు నిమిత్తం గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట సంజీవ్, ప్రధాన కార్యదర్శి బద్దం రమేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింత ప్రవీణ్, సంతలింగారెడ్డి, రెంజర్ల గంగాదర్, సోమ నరేష్ మండల నాయకులు కార్యక్తలు పాల్గొన్నారు.

మాక్లూర్: భారతీయ జనతా పార్టీ సంస్థాగత కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌కుమార్ అన్నా రు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఆర్మూర్ అసెంబ్లీ సభ్యత్వ నమోదు కన్వీనర్ గంగోని సంతోష్, మండల శాఖ అధ్యక్షుడు రమా మాత్ సురేష్‌నాయక్, ప్రవనీరెడ్డి, నర్సాగౌడ్, ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన


బీఎల్‌వోలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మోస్రా,ఆగస్టు27: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటర్ల సవరణ మార్పులు, చేర్పులకై మోస్రా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వోలకు బీఎల్‌వో మాస్టర్ ట్రైనర్ సాయిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్ని, చందూర్, మోస్రా మండలాల బీఎల్‌వో మాస్టర్ ట్రైనర్ సాయిలు మాట్లాడుతూ తప్పులు లేకుండా ఓటరు సవరణ ప్రక్రియను చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మారుతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రభు త్వ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాలలోని ఓటరు జాబితా లో వార్డుల వారిగా ఓటరు జాబితా తయారు చేస్తున్నట్లు ఎంపీఓ మన్ మోహన్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నాగరాజు గౌడ్, రవి ప్రకాష్ రెడ్డి, ఉదయ భాస్కర్, బీఎల్‌వోలు కంజర్ సుచరిత, బోదు సావిత్రి తదితరులు ఉన్నారు.

సంతమల్లన్న స్వామికి పూజలు చేసిన ఎస్సై

వేల్పూర్, ఆగస్టు27: వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని సంతమల్లన్నస్వామి ఆలయంలో మంగళవారం వేల్పూర్ ఎస్సై నాగనాథ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మొదటి సారి సంతమల్లన్న ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంతమల్లన్న ఆలయ చరిత్రను, ప్రతీఏటా జరిగే సంతమల్లన్న జాతర విశిష్ట తను మాలదరణ స్వాములను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై నాగనాథ్‌ను సంత మల్లన్న స్వాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంత మల్లన్న స్వాముల పెద్దలు బాలపుణ్యరాజ్,స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులలో ఇంటర్ ప్రవేశానికి 29నస్పాట్ కౌన్సిలింగ్

డిచ్‌పల్లి,ఆగస్టు 27: సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశానికి ఈ నెల 29న ఉదయం 10 గంటలకు కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వ హిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ-2, బైపీసీ లో ఎస్సీ-1, బీసీ-1 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యా ర్థులు స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని ఆమె తెలిపారు.

అధికారులతో సమీక్ష సమావేశం


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు27: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ బస్వారెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గణేష్ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్‌హెచ్‌వో రవికుమార్, విద్యుత్ ఏఈ మనిష, సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, అయ్యప్ప శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో బీఆర్ఎస్ సంబరాలు

బోధన్‌రూరల్,ఆగస్టు27: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో బోధన్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ గురువారం రాత్రి 7గంటలకు జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదల అవుతుదన్నారు. సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషికేషన్‌కై ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ రావడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ కవితపై ఎన్ని అక్రమ కేసులు వేసిన కడిగిన ముత్యంలా బయటకు వస్తోందని, గతంలో కేసీఆర్ చెప్పారని ఆయన వివరించారు. ఇన్ని రోజులు జైలులో అధైర్య పడకుండా ధైర్యంగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు మహ్మద్ రజాక్, నక్క లింగారెడ్డి, పెరిక రామకృష్ణ, రవి శంకర్ గౌడ్, నరేష్ కుమార్, దేవ, ఎన్ఆర్ఐ హైమద్, సాగర్, బోదు శంకర్, రాజు తదితరులున్నారు.

రెంజల్: ఈడీ కేసులో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వికార్ పాషా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్‌లో జైలుకు పంపడంతో ఎన్ని కేసులు పెట్టి బెదిరించిన కూడా చివరి న్యాయమే గెలిచిందని సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ నాయకుల్లో నూతన ఉత్తేజం మొదలైందని, ఎమ్మెల్సీ కవితపై చేసిన ఆరోపణలు నిరాధారణమైనవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు

భీమ్‌గల్: లిక్కర్ స్కామ్‌లో జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఏ ఆధారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేసి ఐదు నెలలు జైల్లో ఉంచారని ఇదీ సరికాదని పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ భగత్, మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, నాయకులు నర్సయ్య, లింబాద్రి, ప్రసాద్, అవుసుల నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట: ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, గైని సతీష్, తాహెర్ బిన్ జాఫర్, శ్రీనివాస్, జనార్ధన్, ప్రవీణ్ కుమార్,శ్యామ్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


భీమ్‌గల్‌లో సంబరాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మద్యం కేసులో సుప్రీం కోర్టులో బెయిల్ ఇవ్వడంతో మంగళవారం డిచ్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు కాశీవిశ్వనాథ ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శక్కరి కొండ క్రిష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మరావు,ఒడ్డం నర్సయ్య, నయీమ్, సుదం, గీత,పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంతో మంగళవారం ఎడపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మంగల్‌పాడ్ చౌరస్తాలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల ధర్మం గెలిచిందని, అధర్మం ఓడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేరడి శ్రీరాం, ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్‌లు ఆకుల శ్రీనివాస్, లాయక్, మాజీ ఎం పీటీసీలు బాబా, పద్మ ముత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో బీఆర్ఎస్ నాయకులు టపాకాయలుకాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, జీజీ.రాం, మీర శ్రావన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ సిబ్బంది

ఆర్టీసీ డిపోలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: కామారెడ్డి ఆర్టీసీ డిపోలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని 2013 ఆర్పీఎస్ బాండ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2017 వేతన సవరణ బకాయిలను చెల్లించాలని అన్నారు. అదేవిధంగా అలవెన్స్‌లను, 2021 వేతన సవరణ అమలు చేయాలని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాలు కల్పించాలని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని రిక్రూట్‌మెంట్ చేపట్టాలని ఆర్టీసీలో గత పది సంవత్సరాల నుంచి పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కామారెడ్డి డిపో నాయకులు వీడిదాస్, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, వెంకట్‌గౌడ్, లింగం, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మాట టాస్క్ ఉచిత ఆన్‌లైన్ ఐటీ శిక్షణ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమెరికాలోని పలు ఐటీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని ఇక్కడి విద్యార్థులకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో అక్కడి సంస్థ అయిన మాటటాస్క్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఇక్కడి విద్యార్థులకు ఉచితంగా ఐటీ ట్రైనింగ్ ఇచ్చేందుకు సిద్ధమైందని ప్రోగ్రాం నిర్వాహకులు శ్యాంగోపాల్‌రావు, రాజేందర్‌కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 1లోగా మాటటాస్క్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ కంప్యూటర్స్ డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులన్నారు. కామారెడ్డి జిల్లాలో 50 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పైతాన్, ఆర్టిఫిషియన్ ఇంటలెక్చర్, మిషన్ లర్నింగ్ తదితర కోర్సులలో రెండు నెలలపాటు ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇతర వివరాలకు 9440345645, 6303902669 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి

• డీఎంహెచ్‌వో చంద్రశేఖర్

సదాశివనగర్, ఆగస్టు 27: ప్రతీ విద్యార్థి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకుని వ్యాధులకు దూరంగా ఉండాలని డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం భూంపల్లి ఉన్నత పాఠశాలలో మెడికల్ హెల్త్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలు పరిసరాల పరిశుభ్రతలో అశ్రద్ధ చేసినప్పటికీ విద్యార్థులు వైద్యఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకుని పరిసరాలను శుభ్రం చేసేవిధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్లనే విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఆస్మా, ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ముత్తెన్న, లక్ష్మీనారాయణ, లింగం, హైమావతి, ఉమాదేవి, హేమలత, రమ్యలత తదితరులు పాల్గొన్నారు.



లింగంపేటలో మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి

బీజేపీ సభ్యత్వం 10వేలు చేయాలి

• బాణాల లక్ష్మారెడ్డి

లింగంపేట, ఆగస్టు 27: మండలంలో బీజేపీ సభ్యత్వం 10 వేలు చేయాలని బీజేపీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం లింగంపేటలోని పెద్దమ్మ ఆలయంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమవేశంలో మాట్లాడారు. మండంలో బీజేపీకి మంచి ఓటు బ్యాంకు ఉందని కార్యకర్తలు గ్రామాల్లో ప్రధాని మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఓటర్లకు వివరించి సభ్యత్వాన్ని 10 వేలు చేయాలని ఆయన సూచిం చారు. రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలను పోటీలో ఉంచుతామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు లింగారావు, మండల ఇన్‌చార్జీ బాపురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దత్తురాంలు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, రాంచందర్, బొల్లారం సాయిలు, ఉదయ్, ఎల్లేషం, సంగీత, రజనీకాంత్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కోశాధికారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్ తెలిపారు. అధ్యక్షుడిగా పడిగె రాజు, ప్రధాన కార్యదర్శిగా కొమిరె వంశీకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా గోప బాలరాజ్, కోశాధికారిగా గైని గోపాల్, మహిళ కార్యదర్శులుగా రాణి, సంధ్యారాణిలతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.





బాలుడి మృత దేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు, ఇన్‌సెట్‌లో హేమంత్ (ఫైల్), సూపరింటెండెంట్ విజయలక్ష్మీకి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

వైద్యుల నిర్లక్ష్యానికి బాలుడి మృతి

• విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందే కారణమంటూ తల్లిదండ్రుల ఆరోపణ
• బాలుడి మృతిపై పూర్తి విచారణ చేపట్టాలని బీజేపీ నాయకుల డిమాండ్

బాన్సువాడ రూరల్, ఆగస్టు 27: వైద్యుల నిర్లక్ష్యానికి ఓ మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు.. పెద్దకొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన శంకర్, కృష్ణవేణి దంపతుల కుమారుడు హేమంత్(3) తీవ్ర జ్వరంతో సోమవారం ఉదయం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు, సిబ్బంది కేవలం గ్లూకోజ్ పెట్టి వదిలేశారని, ఎలాంటి వైద్యం చేయ లేదని తండ్రి శంకర్ ఆరోపించారు. సోమవారం రాత్రి బాలుడు ఏడుస్తుండగా తల్లిదండ్రులు డ్యూటీలో ఉన్న ఏఎన్ఎంలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సమాచారం అందించాలని కోరినప్పటికీ విధుల్లో ఉన్న స్టాఫ్‌నర్సు రాత్రిపూట నిద్రలో నుంచి లేపవద్దని సతాయిం చొద్దని తల్లిదండ్రులతో పేర్కొన్నట్లు వారు తెలిపారు. వైద్యులెవరూ పట్టించుకోకపోవడంతో మంగళవారం ఉదయం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో బాలుడి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆసుపత్రిలో ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకులు ఆసుపత్రిలో ఆందోళన చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన స్టాఫ్ నర్సుతో పాటు డ్యూటీలో ఉన్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మీకి ఫిర్యాదు చేయగా పూర్తి విచారణ చేపట్టి బాలుడి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆమె తెలిపారు.

జిల్లాలో గోకులాష్టమి వేడుకలు



కామారెడ్డి కృష్ణమందిర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: కామారెడ్డి పట్టణంలోని శ్రీకృష్ణధ్యాన్ మందిర్‌లో మంగళవారం గంగాధర్‌బాబా ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులతో పాటు స్థానిక యువత ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీరావు, బాలాజీ, ఉపేందర్‌రెడ్డి, భూమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం, బీబీపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బీర్కూర్: మండల కేంద్రంలో భక్తులు పల్లకిలో శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి భజనలు, నృత్యాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: మండలంలోని పలు తండాల్లో గోకులాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం గోకులాష్టమి వేడుకలు నిర్వహించగా, పలు తండాల్లో మాత్రం కాయితి లంబాడీలు మంగళవారం వేడుకలు నిర్వహించారు. తండాల్లో శ్రీకృష్ణుడి చిత్రపటాలకు పూజలు చేసి, చిన్నారులను గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణ వేయించి ఉట్టి కొట్టారు. తమ పిల్లాపాపలను, పశుసంపదను సుభిక్షంగా ఉంచాలంటూ శ్రీకృష్ణుడిని వేడుకున్నారు. అనంతరం చిన్న పెద్ద అంతా కలిసి కోలాటం ఆడారు.

బామ్‌సేప్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: బామ్‌సేప్ 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్ అన్నారు. మంగళవారం బామ్‌సేప్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రమహాసభ విజయవంతం చేయాలని అన్నారు. ఈ దేశంలో ఈవీఎంలను రద్దుచేయాలని కొన్ని సంవత్సరాలుగా బామ్‌సేఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈవీఎం హ్యాకింగ్ చేసే అవకావాలు చాలానే ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఓబీసీ కులధారిత జనగణన వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేయడం ఆపాలని జాతీయ విద్యావిధానం 2020ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తు భారత రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీవీఎం నాయకులు శివకుమార్, శ్రవణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

• ఆర్‌అండ్‌బీ డీఈ మోహన్

బీర్కూర్, ఆగస్టు 27: బీర్కూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణ పనులను మంగళవారం ఆర్‌అండ్‌బీ డీఈ మోహన్ పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బీ సిబ్బంది ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు ఆందోళన

రామారెడ్డి, ఆగస్టు 27:తన తండ్రి వారసత్వ భూమిని తన పేరుపై చేయడం లేదని ఓ రైతు రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామానికి చెందిన మంత్రి భగవాన్ తనను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తన తండ్రి మొగులయ్య పేరుపై ఉన్న సర్వే నెంబరు 856/68 ఒక ఎకరం భూమిని తన పేరుపైన చేయడం లేదని ఆందోళనకు దిగడంతో పాటు వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో తాగేందుకు ప్రయత్నించగా తహసీల్దార్ సిబ్బంది అతనిని బయటకు పంపించి వేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్ ఉప్పల్‌వాయికి చెందిన మంత్రి భగవాన్ వారసత్వ భూమిపై ఇటీవల దరఖాస్తు చేసుకోగా ఆర్‌డీఓ ఆఫీస్‌కు పంపగా దరఖాస్తు పత్రాన్ని తప్పుడు పేరుతో ఉన్నాయని మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించామని తెలిపారు. అయినా భగవాన్ వినిపించుకోకుండా ఆందోళన చేస్తున్నారని తెలిపారు.

పెద్ద తడుగూర్‌లో వైద్య శిబిరం

మద్నూర్, ఆగస్టు 27: మండలంలోని పెద్దతడుగూరు గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న ఆయుష్ వైద్యులు మాట్లాడుతూ ఐదు సాంప్రదాయ వైద్య విధానాల సమాహారం ఆయుష్ అని వాటిలో ఆయుర్వేదం, యోగ ప్రకృతి చికిత్స, యునాని, సిద్ధ, హోమియోపతి ఉంటాయని గుర్తు చేశారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సాధారణ ఆరోగ్య తనిఖీ, రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులకు ప్రత్యేకంగా చికిత్స అంద జేయడం జరుగు తుందని తెలిపారు.

గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలపై ఆడిట్

బీర్కూర్, ఆగస్టు 27: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ అధికారులు ఆడిట్ నిర్వహించారు. బీర్కూర్ మండలంలోని 21 గ్రామ సంఘాలు ఉన్నాయి. అయితే 2023 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన లావాదేవీలపై ఆడిట్ చేశారు. గ్రామ సంఘాలు తీసుకున్న రుణాలు, చెల్లింపులు, ఖర్చులు, లాభ నష్టాలు తదితర అంశాలపై అధికారులు ఆడిట్ చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏటా కూడా ఆడిట్ అధికారులు రెండు రోజుల పాటు ఆడిట్ చేస్తారని ఐకేపీ ఏపీఎం గంగాధర్ తెలిపారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అవగాహన

నసురుల్లాబాద్, ఆగస్టు 27: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల అక్టోబర్ 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు నిర్వహించాలన్నారు. ఒకే చిరునామాపై ఎక్కువ ఓట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మరణించిన వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని పనులను నిలిపివేసిన అధికారులు

ఎల్లారెడ్డి, ఆగస్టు 27: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనరి రెండవ వార్డులో నిర్మిస్తున్న మురికి కాలువలను కంకర, ఇసుకకు బదులుగా డస్ట్ వినియోగిస్తున్నారని కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు తక్షణమే స్పందించి నిబంధనల మేరకు మురికి కాలువలు నిర్మించాలని పనులు నిలిపివేసినట్లు ఏఈ వినోద్ తెలిపారు.

బోరు మోటారు ప్రారంభం

కామారెడ్డి టౌన్, ఆగస్టు 27: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి డబుల్‌బెడ్‌రూంల వద్ద నీటి సమస్యను తీర్చేందుకు బోరుమోటార్‌ను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.అనంతరం ఆ ప్రాంతంలో చెట్లునాటారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దాని సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణకౌన్సిలర్‌లు పాత శివకృష్ణమూర్తి, పంపరిలతశ్రీనివాస్, వనితరామ్మోహన్,మాజీ కౌన్సిలర్ జూలురి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు కుంకుమల పంపిణీ

సదాశివనగర్, ఆగస్టు 27: మండలంలోని కుప్రియల్ అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడి టీచర్లకు మంగళవారం శ్రావణమాసం సందర్భంగా పసుపు, కుంకుమ, గాజులను పంపిణీ చేశారు. శ్రావణమాసం విశిష్టతను చాటిచెప్పే పసుపు, కుంకుమలు అందజేయడం ఆనవాయితీ అని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ముగ్గురు అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. రుక్మిణి రాజలక్ష్మీ, గంగమణిలు 40 సంవత్సరాలుగా గ్రామాలలోని చిన్నారులకు విశిష్ట సేవలు అందించిన భాగ్యం వారికి దక్కుతుందన్నారు. అంగన్‌వాడిలు గ్రామాలలో వినలేని సేవలందిస్తున్నారని గుర్తుచేశారు.



ఎల్లారెడ్డిలో అమృత్ పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

అమృత్‌తో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగు నీరు

• ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

ఎల్లారెడ్డి, ఆగస్టు 27 : అమృత్ స్కీంతో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అమృత్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.35 కోట్లతో పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు నిర్మించి సుమారు 47 కిలో మీటర్ల మేర ప్రత్యేక పైప్‌లైన్లు ఏర్పాటు చేసి పట్టణంలో ఉన్న అన్ని వార్డుల్లో ప్రతీ ఇంటికి ప్రత్యేక నల్లాల ద్వారా శుద్ధమైన నీరు అందుతుందని ఆయన అన్నారు. ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ వాక్ వే పార్కు నిర్మించి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ గయాజుద్దీన్, సామెల్, వెంకట్‌రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, అల్లం శ్రీను, నాయకులు నునుగొండ శ్రీనివాస్, ఆరీఫ్, గఫర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తహసీల్దార్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఎనిమిది మండలాలకు సంబంధించిన 303 మంది లబ్ధిదారులకు సుమారు రెండు కోట్ల పైచిలుకు రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

దేవునిపల్లిలో దొంగ అరెస్టు

కామారెడ్డి టౌన్, ఆగష్టు 27: కామారెడ్డి దేవునిపల్లి పోలీసుస్టేషన పరిధిలోని గోష్కా రాజయ్య కాలనీకి చెందిన ఇంజమూరి రాములు ఇంట్లో దంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఈ నెల 17న రాములు ఇంట్లో బంగారం, నగదు చోరీ జరగగా ఎస్పీ ఆదేశాల మేరకు రెండు టీంలుగా ఏర్పడి తనిఖీ చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం నర్సన్నపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద రీతిలో మీర్ ఖజామ్ అలీఖాన్ అలియాస్ సూర్యబాయ్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. దీంతో రాములు ఇంట్లో తానే దొంగతనం చేశానని ఒప్పుకున్నాడన్నారు. ఇతనిపై సంగారెడ్డి జిల్లా పరిధిలో, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 102 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అతని వద్ద నుంచి 4.2 తులాల బంగారు గొలుసు, ఒక పచ్చ ఆకురాయి ఉంగరం, మూడు ఉంగరాలు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై మధుసూదన్‌రెడ్డి, క్రైం కానిస్టేబుల్ రామస్వామి, బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మాబొరుసు ఆడుతున్న వ్యక్తుల ..

దేవునిపల్లి పీఎస్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు బొమ్మాబొరుసు ఆడుతుండగా దాడిచేసి పట్టుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కడమంచి ప్రకాష్, చింతల క్రిష్ణ, క్రిష్ణ గోసంగి కాలనీలో నివాసముంటున్నారని వీరు బొమ్మాబొరుసు ఆట ఆడుతుండగా పక్కా సమాచారం మేరకు పట్టుకుని వారి నుంచి రూ.1300ల నగదు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

లింగంపేటలో పేకాటరాయుళ్ల..

లింగంపేట, ఆగస్టు 27: మండలంలోని నల్లమడుగు అటవీ ప్రాంతంలో మంగళవారం పేకాట ఆడుతున్న 13 మందిలో ఆరుగురిని పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.37,730 నగదు, 7 బైకులు, 7 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. నల్లమడుగు అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసారు. పోలీసులను చూసి పారిపోతుండగా 6గురిని పట్టుకున్నామని మిగిలిన 7గురు పారిపోయారని ఆయన తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నిజాంసాగర్, ఆగస్టు 27: మండలంలోని వెల్గనూర్ గ్రామంలో విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. ఎస్ఐ సుధాకర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మ్యాదరి రాములు తన వ్యవసాయ పొలానికి నీరు పారించేందుకు వెళ్లి బోరు మోటారు నడవకపోవడంతో కరెంట్ సరఫరా అవుతుందో లేదోనని పరిశీలిస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

పాము కాటుతో మహిళ మృతి

గాంధారి, ఆగస్టు 27: మండలంలోని పేట్‌సంఘం గ్రామానికి చెందిన శ్రీరంగం మనవ్వ(39) అనే మహిళ పాముకాటుతో మృతి చెందిందని ఎస్ఐ అంజనేయులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తన ఇంట్లోనే బియ్యం సంచిలో బియ్యం తియడానికి మనెవ్వ చేతులు పెట్టగా అక్కడే ఉన్న పాము కాటు వేయడంతో కుటుంబీకులు ఆమెను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందిందని తెలిపారు. భర్త గంగారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే

నసురుల్లాబాద్, ఆగస్టు 27: మండలంలోని కామిశెట్టిపల్లి గ్రామంలో మంగళవారం అధికారులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్వే చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా రోడ్డు పక్కన కానీ శిఖం భూములు కబ్జా చేసిన వారి యొక్క వివరాలను సర్వే చేసి తెలుసుకున్నారు. అక్రమాలకు తావు లేకుండా మూడు శాఖల అధికారులు కలిసి ఈ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఆర్ఐ అంజు, ఎంపీవో సూర్యకాంత్, పంచాయతీ సెక్రెటరీ, ఇరిగేషన్ ఏఈ ఆజాం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఆర్టీజన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

మాచారెడ్డి, ఆగస్టు 27: మాచారెడ్డి మండల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆర్టీజన్స్ నూతన కార్యవర్గంను మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నాంపల్లి, మండల అధ్యక్షుడిగా ఎం.మహేష్, ఉపాధ్యక్షుడిగా స్వామి, సెక్షన్ కార్యదర్శిగా వెంకట్, క్యాషియర్‌గా బాలేశం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేందర్, అడ్వైజర్‌గా నరేందర్, రాజిరెడ్డి, సెక్షన్ సీనియర్ అడ్వైజర్‌గా సునిల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

సౌత్ క్యాంపస్‌లో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

భిక్కనూరు, ఆగష్టు 27: మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో రెండవ సెమిస్టర్ పరిక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ పరిక్షాకేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు పరిక్షకేంద్రంలో అన్నిసౌకర్యాలను కల్పించాలని సిబ్బంది సూచించారు. ఈ మేరకు ఏపీఆర్వో సరిత మాట్లాడుతూ మొదటిరోజు పరిక్షకు 173మంది పరిక్షకు హాజరుకాగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

వరి సాగులో సూచనలు పాటించాలి

భిక్కనూరు, ఆగష్టు 27: వరిపంట సాగులో రైతులు తమ సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని భిక్కనూరు మండల వ్యవసాయాధికారిణీ రాధ తెలిపారు. మంగళవారం భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో వరి పంటను ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామంలో వరిపంటలో బిక్టీరియల్ ఆకు ముడతను గుర్తించడం జరిగిందని, రైతులు వరి పంటకు ఇది సోకినట్లైతే మాంకోజెబ్, కార్బెండజిమ్, అజోస్ట్రోబిన్, టెబుకానాజోలు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లత, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజంపేట,ఆగస్టు 27:మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అందించినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
శాంతి	డబుల్ ఇస్మార్ట్
దర్శన్	మిస్టర్ బచ్చన్
ప్రియా 70	తంగలన్
ప్రియా 35	ఆయ్

బాన్సువాడ	
మహేశ్వరి	సరిపోదా శనివారం
వెంకటేశ్వర	తంగలాన్

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	150	180
వెన్‌కాబ్(కిలో)	130	160	190

